జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం | 8 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**చెకుముకి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన రత్నం గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేత**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 7, (ప్రజాజ్యోతి)*

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించేతత్వం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో (జనగాం, వనపర్తి, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లో జరిగిన) ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రతిభ కనబరిచిన

మిగతా 2 లో...







# ఇందిరమ్మ ఇండ్ల...
# సర్వే పరిశీలన..

**చిన్న కొల్వాయి గ్రామం ఇసుక రిచ్ పరిశీలన..**

**118 ట్రిప్పుల ఇసుక సీజ్ కు ఆదేశాలు**

**అక్రమ ఇసుక రవాణాని అరికట్టాలి**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

*జగిత్యాల బ్యూరో, జనవరి 7, ప్రజాజ్యోతి:*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక పర్యటన చేసి పలు గ్రామాలను తనిఖీ చేశారు. వివరాల్లోకి వెళితే బీర్పూర్ మండలంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని పరిశీలించి మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తున్న సిబ్బందిని ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అధికారులు దగ్గర ఉండి

మిగతా 2 లో...



**గత పాలకుల పాలనా వైఫల్యమే...**

# ఖజానా ఖాళీ...

**అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది**

**–విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

*ధర్మపురి, జనవరి 7, ప్రజాజ్యోతి:*

బుగ్గారం మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 19 లక్షల 41 వేల రూపాయల విలువగల 78 సిఎంఆర్ఎఫ్ చెక్కులను, 31 లక్షల రూపాయల విలువగల 31 కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు, అనంతరం ఇటీవల గల్ఫ్ లో మృతి చెందిన గోపులాపూర్ గ్రామానికి చెందిన గోవిందుల రవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయినా 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రోసిడింగ్ కాపీని రవి కుటుంబానికి అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నామని, గత పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి

మిగతా 2 లో...

# సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




*జగిత్యాల, జనవరి 7, ప్రజాజ్యోతి:*

జిల్లా కేంద్రంలో తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న మహిళా సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సఖి సెంటర్ లోని రిజిస్టర్లను పరిశీలించి క్లిష్టమైన కేసుల వివరాల గురించి సఖి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అలాగే జిల్లా కలెక్టర్ సముదాయము నందు పని చేస్తున్న ఉద్యోగులందరికి కూడా అవగాహన కలిగే విధముగా కార్యక్రమములు చేపట్టాలని సూచిస్తూ సఖి సిబ్బంది పని తీరు ను అబినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జిల్లా సంక్షేమ అదికారి డాక్టర్ నరేష్, తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ సీఈవో అటుకుల శ్రీనివాస్, సఖి కేంద్రం అడ్మిన్ కట్కూరి లావణ్య సఖి సిబ్బంది శారద, శ్రీవాణి, అనురాధ, పాల్గొన్నారు.

**కలుషిత ఆహారం తిని..**

# బీసీ హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

**వాంతులు విరేచనాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స.**

**విద్యార్థులను పరామర్శించిన బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా నాయకులు**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 7, (ప్రజాజ్యోతి)*



కరీంనగర్ శర్మ నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో 23 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురయ్యారు. వారిని జిల్లా బీసీ సంఘం నాయకులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వివరాలు అడిగి పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసిపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో గురుకుల హాస్టల్ లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని

మిగతా 2 లో...

## కలుషిత ఆహారం తిని బీసీ హాస్టల్ విద్యార్థుల అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి...)

అస్వస్థకు గురైన సందర్భాలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి అన్నారు. బీసీ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మేస్చార్జీలను పెంచినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవడమే కాకుండా ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలు అవ్వడం పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఇవాళ సంక్షేమ హాస్టల్లో జరుగుతున్నటువంటి సంఘటనలే ఉదాహరణ. వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి కాంట్రాక్టర్లపై నిర్లక్ష్యంగా వహించినటువంటి బీసీ సంక్షేమ హాస్టల్లో అధికారులపై చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ సంఘాల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మూడు, నాలుగు రోజులు నిల్వ ఉన్నటువంటి కూరగాయలను వండి విద్యార్థులకు అందించడం వల్ల విద్యార్థులు అస్వస్థకు గురై హాస్టల్ లో భోజనం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది అన్నారు. నాసిరకం సరుకులు పంపిస్తున్నటువంటి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ హాస్టల్ లో, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 40శాతం పెంచిన మేస్చార్జీలను ఇప్పటికీ కొన్ని హాస్టల్లో పాటించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటిస్వరూపాశ్యాం, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరి శెట్టి రాజేష్ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన..

(మొదటి పేజీ తరువాయి...)



వివరాలను నమోదు చేపించి త్వరితగతన సర్వేన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం

**చిన్న కొల్వాయి గ్రామం ఇసుక రిచ్ పరిశీలన.**

ఇందిరమ్మ ఇళ్ల సర్వే అనంతరం మండలంలోని చిన్న కొలువై గ్రామం ఇసుక రిచ్ ను ఎమ్మార్వో తో కలిసి పరిశీలించి. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక డంపులను రెవెన్యూ మరియు ఎడి మైనింగ్ అధికారులు 118 ట్రాక్టర్ ట్రిప్పులను సీజ్ చేసినట్టు తెలియజేశారు.

**118 ట్రిప్పల ఇసుక డంపు సీజ్ : కలెక్టర్ ఉత్తర్వులు**

బీర్పూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని రెవెన్యూ మైనింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నవాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి జైసింగ్ తహసిల్దార్ ముంతాజ్ బుద్దిన్, ఎంపీడీవో లచ్చాలు, గిర్దావర్లు శ్రీనివాస్, రాహుల్ వివిధ గ్రామాల కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గానకోకిల కళానికేతన్ 32 వార్షిక వేడుకలు




**జగిత్యాల, జనవరి 7, ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వేషన్ హాల్ (టౌన్ హాల్) లో గానకోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవం సందర్భంగా నంది పురస్కారాల వేడుకల కార్యక్రమంలో హాజరైన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ తనయుడు యువ నాయకులు ఎల్ కార్తికేయ. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్లు, గాన కోకిల కళానికేతన్ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గత పాలకుల పాలనా వైఫల్యమే... ఖజానా ఖాళీ...





(మొదటి పేజీ తరువాయి...)

మాకు అప్పగించడం జరిగిందని, అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఈ నెల 26నుండి సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని, కుటుంబాన్ని వదిలి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారు ఎవరైనా అక్కడే మృతి చెందితే వారి కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ను అందించడం జరుగుతుందనీ, దానికి సంబంధించి గోపులాపూర్ గ్రామానికి చెందిన రవి కుటుంబానికి ప్రొసిడింగ్ కాపీని అందించడం జరిగిందని, గత బి ఆర్ ఎస్ పాలకులు గల్ఫ్ లో మృతి చెందిన వారి గురించి కనీసం పట్టించుకోలేదని, కానీ మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబాలకు ఒక ధైర్యం ఇచ్చే విధంగా ఇట్టి స్కీమ్ ను అమలు చేయడం జరుగుతుందని, ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

(మొదటి పేజీ తరువాయి...)



రత్నం గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 14 నుంచి 16 తేదీల్లో ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రైవేటు పాఠశాలల విభాగంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. మూఢనమ్మకాల నిర్మూలనతోపాటు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచి, విశ్వాసం కలిగేలా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని కొనియాడారు. మూడేళ్లుగా రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రతిభ కనబరిస్తున్నందుకు రత్నం గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సైతం చదువుతోపాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు జన్య ఫౌండేషన్, ప్రైవేట్ పాఠశాలలతో ఎంఓయు కుదుర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ఒక సబ్జెక్టు మాత్రమే కాదని మన జీవన విధానంలో సైన్స్ ను ఒక భాగం చేసుకుంటే మనకు ఆర్థికపరంగా అనారోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయన్నారు. జన్య ఫౌండేషన్ సాయంతో ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో విద్యార్థులకు ఎంత విస్తీర్ణంలో ఏ విత్తనాలు నాటాలి.. మట్టి పరీక్ష, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై బాల్యదశ నుంచే అవగాహన కలుగుతుందన్నారు. జన్య ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలకు 150 సైన్స్ కిట్లు అందించిందని.. దీంతో విద్యార్థులు ప్రయోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని డీఈవోకు సూచించారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. సైన్స్ ను ఫాలో అయితే విద్యార్థుల్లో క్రిటికల్, అనలైటికల్ థింకింగ్ పెరుగుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవితంలో సైన్స్ ఎన్నో స్టార్టప్పుల్లో, సాంకేతిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. డీఈవో జనార్ధన్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు 30 రకాల స్కిల్స్ ను కలెక్టర్ ప్రవేశపెట్టారన్నారు. జనవిజ్ఞాన వేదిక ఏటా పాఠశాల, మండల స్థాయి, జిల్లాస్థాయిల్లో పోటీలు నిర్వహించి విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు (ఒక్కో పాఠశాలకు రెండు) చెకుముకి మ్యాగ్జైన్లు ప్రతి నెల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక కమిటీ నాయకులు మాట్లాడుతూ.. 1990 సైన్స్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైన్స్ అంటే ప్రగతి అని, వెలుగు అని, సైన్స్ లేనిదే క్షణం గడవదన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వర్, మహేందర్, సి.రామరాజు, సంపతి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఆర్.వెంకటేశ్వరరావు, శంకర్, ఎన్. దేవేందర్, జి. అశోక్, రాజమౌళి, శ్రీహరి, రత్నం గ్లోబల్ హై స్కూల్ చైర్మన్ రత్నమయ్య, కరస్పాండెంట్ రమేష్ , ప్రిన్సిపల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎల్ సాయితేజ, సాహితీ, శ్రేష్ఠ, వర్షిని, సాయి రమణ, తేజస్విని, అమూల్య దేవి.. కాగా వీరికి గైడ్ టీచరుగా మహమ్మద్ సమయుద్దీన్ వ్యవహరించారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రతిరోజు చేత్త సేకరించాలి**

**ఇద్దరమ్మాయిలు సర్వే 100% పూర్తి చేయాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**






**జగిత్యాల బ్యూరో జనవరి 07 ప్రజా జ్యోతి:**

గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సమస్త మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు జిల్లా పంచాయతీ అధికారి , పిడి టి ఆర్ డి ఏ తో శ్రీయుత అదనపు కలెక్టర్ (స్తా.సం) జిల్లా కలెక్టర్ జగిత్యాల పలు అంశములపై సమీక్ష సమావేశం నిర్వహించి తగు అదేశములు జారీ చేసినారు. ఇట్టి సమీక్ష సమావేశం యందు ఎంపీ ఓలు ఎంపీడీవోలు లు విధిగా ప్రతిరోజు వారి మండలాల గ్రామపంచాయతీలను సందర్శించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు చేపట్టే పనులను పరిశీలించవలెను. ప్రతిరోజు శానిటేషన్ పనులు జరిగేలా చూడాలి. సానిటేశన్ కొరకు ట్రాక్టర్లు విధిగా గ్రామాలలో తిరుగుతూ చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కి తరలించాలి. ఇంటి పన్నులకు సంబంధించి డిమాండ్ నిర్ణయించి ,100% ఇంటి పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలు ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకోవాలి. ఇందిరమ్మ సర్వే ని 100% పూర్తయ్యాల చర్యలు తీసుకోవాలి. ఈజిఎస్ లో భాగంగా లేబర్ టర్న్ ఓవర్ ని పెంచుకొని, నిర్దేశించిన పనులను పూర్తి చేసి పేమెంట్ జరిగేలా చూడాలి. నర్సరీలను విధిగా సందర్శించి మొక్కలు పెంచే చర్యలు తీసుకోవాలి.

# మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్





**చొప్పదండి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా విషయంలో మాట మార్చి మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండిలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి, ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ సర్కార్ పై మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు.నువ్వు ఎకరానికి 17500 రూపాయలు ఒక్కో రైతుకి అప్పు ఉన్నావ్ అది నువ్వు తీరుస్తావా నీ అయ్య తీరుస్తాడా చెప్పాలన్నారు. ఈరోజు ఐతే 10,000 తాను వచ్చినంక 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాటతప్పడంరైతులని,ప్రజలనిఆశ్చర్యానికిగురిచేస్తుందన్నారు.ఆనాడునీ పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలనిమభ్యపెట్టిఓట్లువేపించుకొనినేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డివెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్చేశారు.నాడు 5000బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తానుఅని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరమన్నారు.రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్ 2014ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బందు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాటమీద నమ్మకం పెట్టుకుంటేనేడుదాన్నికూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉండాలని అన్నారు. నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొడతామన్నారు.ఒక్క రైతుకు 17500అప్పు ఉన్నావ్ రేవంత్ రెడ్డి అవ్వి ఎప్పుడు తిరుస్తావో నువ్వు మాట ఇచ్చినట్టు ఎప్పటి నుండో 15000 ఎప్పటి నుండి ఇస్తావో తెలంగాణా ప్రజానీకానికి సమాధానం చెప్పాలన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో ప్రజల సాక్షిగా మాట ఇచ్చి నేడు మాట తప్పడాన్ని ఏం అనాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉందని చెప్పారు. ఒడ్డెక్కెదాకా ఓడ మల్లన్న, ఒడ్డెకినాక బోడ మల్లన్న అనే సామెత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందని పేర్కొన్నారు. ఆనాడు ఏ రైతులని ఐతే ఓట్ల కోసం మోసపూరిత మాటలు చెప్పి నీ వెనక తిప్పుకోని ఓట్లు వేసినా ఈరోజు ఇట్ల మోసం చేసినవో ఆ రైతులే ఊర్లోకి వస్తే ఉరికించుకుంట కొడుతారని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి మాచర్ల వినయ్,మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు నలుమాచు రామకృష్ణ, మాదూరి శ్రీనివాస్, మహేష్, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కా రెడ్డి, నాయకులు బంధారపు అజయ్ కుమార్,కొత్తగంగారెడ్డి, సిపెల్లి గంగయ్య, వెల్మ నాగిరెడ్డి, కొత్తూరు రాజేందర్, కర్ర శ్రీనివాస్ , చిన్నారెడ్డి ,వడ్లూరి భూమయ్య,మారం యువరాజ్ ,గాండ్ల లక్ష్మణ్, పిడుగు తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, ఉస్కమల్ల మధు, సింగిరెడ్డి ప్రవీణ్, మాచర్ల రవీందర్ ,మహేందర్, సత్తు తిరుపతి, నరసయ్య ,మల్లేశం జిల్లాల నరేష్ , నరేష్ రావణ్, ముద్దం కుమార్, పెద్దెల్లి అనిల్, మావురం మహేష్, అనిల్, మల్లికార్జున్, మల్లన్న పల్లె స్వామి ,కొమురయ్య, చంద్రయ్య ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

### – హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి



**హుజురాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి:** ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని హుజురాబాద్ లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ ట్రిప్స్ ఏర్పాటు చేస్తున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ లోని సైదాపూర్ మూల మలుపు వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎంతో జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా మత్తు పదార్థాలు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదల సంఖ్య చాలావరకు తగ్గించవచ్చని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికిల్స్ సీజ్ చేయడంతో పాటు వారి లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ సీఐ తిరుమల్ గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, ఎస్సై యునెస్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ ఇండస్ట్రీ భూములకు హద్దులు నిర్ణయించండి

### తాసిల్దార్ కు అంబేద్కర్ యువజన సంఘం వినతి



**గోదావరిఖని, జనవరి 7, (ప్రజాజ్యోతి)** అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలోని లెదర్ ఇండస్ట్రీ భూములను రక్షించి హద్దులు నిర్ణయించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సంఘం నాయకులు అంతర్గాం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. లింగాపూర్ గ్రామంలోని 132 సర్వే నెంబర్లో, లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిందని, ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని వినతిపత్రంలో ఆరోపించారు. ఎస్సీలు ఆర్థికంగా ఎదిగి వ్యాపారవేత్తలుగా మార్చాలన్న సంకల్పంతో గత ప్రభుత్వం లెదర్ ఇండస్ట్రీకి 25 ఎకరాల భూమి కేటాయించినప్పటిక్ పాలకుల నిర్లక్ష్యం వల్ల లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు కాలేదని వాపోయారు. సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వ, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి కూడా తీసుకెళ్ళామని, కమిషన్ సభ్యుని ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ లిమిటెడ్ ఎండి చొరవ తీసుకున్నట్లు వినతి పత్రం లో గుర్తు చేశారు. లేదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు హద్దులు నిర్ణయిస్తే ఇండస్ట్రీ ఏర్పాట్లుకు రాష్ట్ర ప్రభుత్వ లెదర్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీ, సిద్ధంగా ఉందన్నారు. తక్షణమే లింగాపూర్ లెదర్ ఇండస్ట్రీ భూములకు హద్దులు నిర్ణయించి మెగా లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సి ఎస్ టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ బొంకూరి మధు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతర్గాం మండల అధ్యక్షులు ఇండిబిల్లి రవీందర్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, అంతర్గాం మండలం కార్యదర్శి గద్దల లింగస్వామి పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కదంబపూర్ గ్రామంలో నూతన కమిటీ



**సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రాష్ట్ర నాయకులు గుండ థామస్ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ కమిటీలను సుల్తానాబాద్ మండలంలోని కదంబపూర్ గ్రామంలో నియమించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రుద్రారం శ్రవణ్ ఎంఎస్పి మండల అధ్యక్షుడు కనకం శంకర్ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు ఇంజపూరి వివేక్ ఈ సందర్భంగా కనకం శంకర్ మాట్లాడుతూ మాదిగ కులాలను ఏకం చేసేందుకే గ్రామాలలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా ఆరేపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి అమర్ ఎంఎస్పి గ్రామ అధ్యక్షుడు కొమ్ము ఓదెలు ప్రధాన కార్యదర్శిగా ఆరేపల్లి అశోక్ గ్రామ ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులు చిట్యాల శివ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి లక్ష్మణ్ తో పాటు పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి... కోటీశ్వర్లు అవ్వాలి

### మెప్మా పిడి వేణుమాధవ్



**జమ్మికుంట, జనవరి 7, ప్రజాజ్యోతి:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక బలోపేతం కోసం మహిళలు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ లు సందర్శించారు. మహిళలు నెలకొల్పిన యూనిట్లను పరిశీలించి, యూనిట్ల లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనే సదుద్దేశంతో మహిళలు వారు తీసుకున్న మహిళా సంఘాల రుణాల ద్వారా ఒక యూనిట్ ను ఏర్పాటు చేసుకొని, ఆ యూనిట్ నుండి ఆర్థికంగా ఎదగలన్నారు. ముందుగా వీధి వ్యాపారులకు నిర్మించిన వెండింగ్ జోన్స్ ప్రదేశాలను సందర్శించారు. వీధి వ్యాపారుల క్యాంప్ ను పిడి వేణుమాధవ్ సందర్శించారు. వీధి వ్యాపారులు విధిగా లోన్ తీసుకొని కట్టుకోవాలని అన్నారు. వీధి వ్యాపారులు ఋణాలు తీసుకున్న మాదిరిగానే, ఇన్స్యూరెన్స్ కూడా విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎడిఎంసి మానస, డి.ఈ.ఓ సతీష్, సిఎల్ ఏర్పిలు మంజుల, జ్యోతి, అర్పిలు అభేదా భాను విజయ, సరళ, అనూష, మాలతి, లత, షాహీన్ లతో పలువురు వీధి వ్యాపారులు, మహిళలు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**చొప్పదండి, జనవరి 7 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ఇటివల అనారోగ్యంతో కొత్తూరు స్వామి మృతి చెందారు. కాగా మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, రాజేందర్ రెడ్డి, గుంటి మల్లయ్య, కడారి శంకర్, మావురపు రాములు, కనుమల్ల రాజశేఖర్, యామ తిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, అజయ్ బాబు, రాజేందర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రివానిపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం



**ఇల్లందకుంట,జనవరి 7,ప్రజాజ్యోతి:**

ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు..ఈ వైద్యశిబిరం లో ఎదకురాని, చూడి నిలువని, గర్భకోశ వ్యాధులు ఉన్న పాడి పశువులకు పశు వైద్యాధికారులు పరీక్షించి ఉచితంగా మందులు రైతులకు మందులు అందించారు. పశు వైద్య శిబిరానికి 87 పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.. చిన్న దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సత్యప్రసాద్ రెడ్డి, ఉమ్మడి జమ్మికుంట మండల పశువైద్యాధికారులు డాక్టర్ విజేందర్ రావు, డాక్టర్ రాజ్ కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ మహమ్మద్ జానీ పాషా, గోపాల మిత్రులు కోడం శ్రీనివాస్, తిరుపతి, రాజ్ కుమార్, మహేందర్ రైతులు పాల్గొన్నారు.

## చైనా మాంజ అమ్మితే చర్యలు తప్పవు

**– హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్**



**హుజరాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి:**

గాలిపటాల విక్రయదారులు చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం పలు కిరాణాల్లో తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో చాలామంది గాలిపటాలను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుండడంతో ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. చైనా మాంజలు ఉపయోగించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయన్నారు. కొన్ని సందర్భాల్లో మాంజాతో ప్రజలతో పాటు పక్షుల ప్రాణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గాలిపటాలు ఎగరవేసే సమయంలో పక్షులు గాలిపటం సమీపంలోకి వచ్చినప్పుడు మాంజాలు వాటికి తాకి మరణించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి ప్రమాదకరమైన మాంజాను హుజురాబాద్ లో అమ్మకం చేస్తే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యునస్ అహ్మద్ అలీ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు.. నియోజకవర్గ ఇంఛార్జి ఆకినపల్లి శిరీష

**జమ్మికుంట, జనవరి 7,ప్రజాజ్యోతి:**

ఏపూరి సోమన్న నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు.. మహా కళా ప్రదర్శన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి గా ఆకినపల్లి శిరీష – ప్రవీణ్ ని నియమించారు. నియోజకవర్గ ఇంఛార్జి ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి సోమన్న నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు.. మాదిగ కళా నాయకుల కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని వార్డు మెంబర్ నుండి పార్లమెంటు సభ్యుని వరకు అటెండర్ నుండి ఐఏఎస్ ఆఫీసర్ వరకు మనిషికో డప్పు పట్టుకొని కదలిరావాలని పిలుపునిచ్చారు.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## విస్డం హైస్కూల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

**★ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని పిలుపు...**

**★ క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలకు..**



**చిగురుమామిడి జనవరి 07(ప్రజాజ్యోతి)**

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల యజమాన్యంతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూనే క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థిని,విద్యార్థులందరు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ,రోజువారీ కార్యక్రమాలను విధిగా నిర్వర్తించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలి శ్రీనివాస్,హుస్నాబాద్ నియోజక వర్గ స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు,స్పోర్ట్స్ కోచ్ క్రిష్ణ,ఓపెన్ జిమ్ సప్లయర్ కొడముంజ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

**ఆత్మీయ సమ్మేళనం సూపర్ సక్సెస్**

**పూడూరు నుండి కొడిమ్యాల వరకు భారీ బైక్ ర్యాలీ**

**అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్వగ్రామం కొడిమ్యాలలో జన నిరాజనం**






**కరీంనగర్ బ్యూరో,జనవరి 7, (ప్రజాజ్యోతి)**

రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత కొడిమ్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కరీంనగర్,ఆదిలాబాద్ నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులను పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. పూడూరు చౌరస్తాలో ఛత్రపతి శివాజీ,వివేకానంద విగ్రహాలకు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు.పూడూరు నుండి కొడిమ్యాల వరకు దారి పొడుగునా జననిరాజనాలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యారంగము నుండి రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్న తనకు కొడిమ్యాల వాసులు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తన స్వగ్రామమైన కొడిమ్యాల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కొడిమ్యాల లో ఒక యూనివర్సిటీతో పాటు,చిలుక వాగు పునరుద్దరణతో పాటు, నిరుద్యోగ యువత కోసం ఇండస్ట్రీని నెలకొల్పుతానని..తన స్వగ్రామంలో పార్టీలకతీతంగా రావడం సంతోషంగా ఉందని అన్నారు.నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గత 120 రోజులుగా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారని.. ఎక్కడికి వెళ్లినా తమ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు, మేము ప్రయోజకులయ్యామని మాకు సేవ చేసుకునే అవకాశం వచ్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేము సైతం మీకు అండగా ఉంటామని అంటున్నారని.. తన గెలుపులో కొడుమ్యాల వాసులు భారీ మెజార్టీ తేవాలని ఆకాంక్షించారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున కుల సంఘాలు యువజన సంఘాలు విఎన్ఆర్ బాల్యమిత్రులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబులు వెంటనే మార్చుకోవాలి

**– తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్**




**హుజురాబాద్, జనవరి 7, ప్రజా జ్యోతి:**

వంటగ్యాస్ వాడకం దారులు కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబులు వెంటనే మార్చుకోవాలని తెలంగాణ వంటగ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి, హుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి. మదన్ మోహన్ కోరారు. సోమవారం రాత్రి హుజూరాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో షోరూం స్టాప్ డెలివరీ సిబ్బందికి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఏజన్సీ ద్వారా కస్టమర్లకు అందిస్తున్న గ్యాస్ సిలిండర్లు, కస్టమర్ల భద్రత కొరకు చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. భారత ప్రభుత్వ పెట్రోలియం మంత్రిత్వ శాఖ గత ఎప్రిల్ నుండి అన్ని ఆయిల్ సంస్థలు యల్పీజి వాడకం దారులకు ప్రాథమిక భద్రతా చర్యలు, బేసిక్ సేఫ్టీ చెక్స్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా డెలివరీ బాయ్ కస్టమర్ ఇంటిని సందర్శించి ఎనమిది అంశాలతో కూడిన ప్రశ్నావళితో వంటగ్యాస్ స్థితిగతలపై పరిశీలన జరిపే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. డెలివరీ సిబ్బందికి ఆయిల్ కంపనీలు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నాయని వివరించారు . ఈ వెసులుబాటు డిసెంబరు నెలతో ముగిసిందని తెలిపారు.ఇందులో ముఖ్యంగా "సురక్ష రబ్బరు ట్యూబ్" కాలపరిమితి ఐదు సంవత్సరాలు అని, పరిమితి దాటిన రబ్బరు ట్యూబులు విధిగా మార్చుకోవాలని వినియోగదారులకు సూచించారు. ఏదేని లీకేజ్ సమయంలో టోల్ ఫ్రీ నంబరు 1906 సమాచారం అందించాలని కోరారు. ఒకే కంపెనీకి చెందిన సిలిండర్లు రెగ్యులేటర్ వాడడం, ఈకేవైసి, ఇతర ప్రాథమిక భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అయితే చాలా మంది కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు ట్యూబులు వాడుతున్న కస్టమర్లు వున్నారని వారు వెంటనే కొత్త సురక్ష రబ్బరు ట్యూబ్ పొంది ప్రమాద భీమాకు అర్హత పొందాలని సూచించారు.కస్టమర్లకు అందించే రబ్బరు ట్యూబ్ పై తయారీ తేది, కాలపరిమితి ముద్రించబడి వుంటుందని దానిని పరిశీలించి రబ్బరు ట్యూబ్ మార్చుకోవచ్చని అన్నారు. మార్చి చివరి నాటికి ఆయా ఏజన్సీలలో గ్యాస్ తీసుకునే వారందరికి కాలపరిమితి దాటిన సురక్ష రబ్బరు స్థానంలో కొత్త రబ్బరు ట్యూబ్ అందించి ప్రమాద రహితకిచెన్లుగా తీర్చిదిద్దాలని ఆయిల్ కంపనీలు చూస్తున్నాయని ఆయన తెలిపారు.ప్రతి కస్టమర్ బుక్ చేసిన మరుసటి రోజు సిలిండర్ అందించేలా డెలివరీ సిబ్బంది చూడాలని సిలిండర్ అందించే సమయంలో ప్రీ డెలివరీ చెక్, సీలు తీసి ఓ రింగు ఉందా లేదా, నాణ్యమైనదా లేదా, కస్టమర్ కోరితే సిలిండర్ తూకం వేసి సిలిండర్ గ్రాస్, వేయిట్ , టేర్ వేయిట్ అంటే సిలిండర్ బరువు అందులో నింపిన గ్యాస్ బరువును చూపి కస్టమర్లను సంత్రుప్తి పరచాలని డెలివరీ సిబ్బందికి ఆయన సూచించారు. వినియోగదారులతో మర్యాదగా నడుచుకోవాలని, ఈకేవైసి ప్రతి కస్టమర్ ఐఓసియల్ ఆప్ ద్వారా స్వయంగా కానీ, డెలివరీ బాయ్ ఆప్ ద్వార చేసుకునేలా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, వినియోగదారులు మొండయ్య, ఒల్లాల రమేశ్, కరాటే రమేశ్, సిబ్బంది పవన్, శరత్, భరత్, సరిత, భరత్ రెడ్డి, కనకయ్య, చిరంజీవి, ప్రభు, దామోదర్, కుమార్, భాస్కర్, ప్రశాంత్, నర్సయ్య, రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు "

# సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే విజయరమణ రావు





**సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజా జ్యోతి)**

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాములను, సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా విస్తరించినట్టు చెప్పారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల, ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో తొలి దశలోనే ఇట్టి పనులను సుల్తానాబాద్ మండలంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా రూ. 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని, త్వరలోనే రైతుకూలీలకు సంవత్సరానికి రూ.12 వేల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రామ్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీఈవో బొంగోని శంకర్, డిసిఓ,సహకారసంఘం పాలకవర్గం,కేడీసీసీబీ డైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి, చిలుకసతీష్,గాజులరాజమల్లు,మీస సత్యనారాయణ,ఇళ్ళందులశ్రీనివాస్, తిప్పరపు సంపత్, లింగయ్య గౌడ్, రాజీ రెడ్డి, సాయి, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈత వనం తొలగించిన వ్యక్తి పై చర్యలు ఎక్కడ ?

### గీతా కార్మికులకు అండగా నిలిచేదెవరు ?

### నిర్లక్ష్యంతో ఆబ్కారీ అధికారులు

**జమ్మికుంట, జనవరి 7,ప్రజాజ్యోతి:**

ఈత వనం తొలగించిన వారిపై చర్యలు తీసుకోకుండా గీత కార్మికుల కు అండగా నిలువాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపడం పట్ల గీతా కార్మికులు అసహనం వ్యక్తం చేసిన సంఘటన మడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది..జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గత నెల 28న ఆకుల కొమురయ్య అనే వ్యక్తి ఈత చెట్లను దౌర్జన్యంగా తొలగించగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇప్పటికి ఈత వనం తొలగించిన తీరును పరిశీలించడానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు..గీతా కార్మికుల జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్లను పెంచాలని అధికారికంగా కార్యక్రమాలు చేపట్టి మొక్కలు నాటుతున్నప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోవడమే కాకుండా ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గీతా కార్మికులు గత 12 రోజుల క్రితం ఫిర్యాదు చేసి అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిశీలనకు మాత్రం రాకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయం గురించి ఎక్సైజ్ సిఐని కలిసేందుకు కార్యాలయం కు వెళ్లగా అక్కడ విధులలో ఉన్న ఎస్సై సౌమ్య గీతా కార్మికులకు సంబంధించిన సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తూ వాటి వల్ల ఏమీ ఉపయోగం అంటూ మాట్లాడుతూ కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడిందని, బాధితులకు అండగా ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులే దౌర్జన్యంగా ఈత వనం తొలగించిన వారికి వత్తాసు పలుకుతూ మామూళ్లకు తలగుతున్నారని పలువురు గీతా కార్మికులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో మడిపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఓల్లాల రాజు, భాస్కర్ గౌడ్, మాచర్ల సదానందం గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# రేకొండలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో రైతు మృతి


★ యువకుడికి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం...

★ ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బండి రాజేష్..

**చిగురుమామిడి జనవరి 07(ప్రజాజ్యోతి)**



ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రేకొండ గ్రామానికి చెందిన గంధ్రత్ భీమయ్య(55) అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకువచ్చిన ట్రాక్టర్ డబ్బాను రేకొండ పరిధిలోని బండారిపల్లేకు చెందిన వెంకటయ్య అనే రైతుకు అప్పగించి తిరిగి ట్రాక్టర్ ఇంజన్ తో వస్తుండగా శివారులోని రాయిని చెరువు మత్తడి వద్ద ప్రమాదవశత్తు అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటనలో భీమయ్య అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందాడు.ట్రాక్టర్ పై ఉన్న పక్క రాష్ట్రానికి చెందిన వలస వచ్చిన మరో పిల్లాడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు.ట్రాక్టర్ బోల్తా పడుతుండగా ట్రాక్టర్ పైనుంచి దూకడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంబడే అ క్కడే ఉన్న రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.హుటా హుటానా అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి,స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.మృతుడికి భార్య,వివాహ ము అయిన ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు.




# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

### పాల్గొన్న ఇంఛార్జి మండల విద్యాధికారులు



**జమ్మికుంట,జనవరి 7,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన క్యాలెండర్ ని జమ్మికుంట ఇంచార్జ్ మండల విద్యాధికారి హేమలత, ఇల్లందకుంట ఇంఛార్జి మండల విద్యాధికారి రాముడు నాయక్ ఉపాధ్యాయులతో కలిసి డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సభ్యులు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి హక్కుల కొరకై న్యాయపరంగా నిరంతరం పోరాటం చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడుతూ ఉపాధ్యాయులకు అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు.. అనంతరం జమ్మికుంట ప్రధాన కార్యదర్శి మేడుదుల నాగరాజు క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారులకు సంఘం డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ని అందించారు.. డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణకు వచ్చిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు..ఎస్టియు జిల్లా కౌన్సిలర్ పి.పురుషోత్తమ మూర్తి,మండల ఆర్థిక కార్యదర్శి కుర్ర సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు లోకిని తిరుపతి ,కే అశోక్ కుమార్, బి రాజు, తిరుపతి, నాయక్ ,హరీష్, ప్రవీణ, తేజస్విని, సుమేర, వినీత, రాగిణి ,మనీషా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బస్సు లో బీపీ పెరిగి కిందపడిన మహిళ

### 108లో హాస్పిటల్ కి తరలించిన స్థానికులు

**జమ్మికుంట, జనవరి 7,ప్రజాజ్యోతి:**



బీపీ ఆధికమై కళ్ళు తిరిగి బస్సు సీటులో మహిళా పొడిపోయిన ఘటన జమ్మికుంట బస్టాండులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు.. శాలపల్లి – ఇందిరానగర్ కి చెందిన సరిత ఇల్లందకుంట తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తుంది.. విధి నిర్వహణ లో భాగంగా బస్సులో వెళ్తుంటే అకస్మాత్తుగా బస్సు సీటులో పడిపోయింది.. గమనించిన ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్, స్థానికులు చిన్నాల రమేష్ యాదవ్ 108 కి సమాచారం ఇవ్వగా సకాలంలో స్పందించిన సిబ్బంది చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో సివిల్ హాస్పిటల్ కి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

# తిమ్మపూర్ ని గ్రామ పంచాయితీ ఏర్పాటుకై ఎమ్మెల్యేకు వినతి

**జగిత్యాల రూరల్, జనవరి 7, ప్రజా జ్యోతి:**

జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ రఘురాముల కోట హామ్లెట్ గ్రామం ఒక గ్రామ పంచాయతీ గా ఉన్నాయని, రఘురాముల కోట యందు అన్ని వర్గాల కుల సభ్యులు ఉన్నారని,తిమ్మాపూర్ గ్రామంలో 600 వరకు ఒక ఎస్సీ జనాభా మాత్రమే ఉందని ప్రజలకు అందుబాటులో ఉంటుంది అని తిమ్మాపూర్ గ్రామాన్ని గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన తిమ్మాపూర్ గ్రామ ప్రజలు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు .



## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



**కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి ):**

ఈనాడు స్పోర్ట్స్ లీగ్–2024 లో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.కరీంనగర్ జిల్లాలో డా.బి.ఆర్ అంబెడ్కర్ స్టేడియంలో ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 19 బాలికల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో జి.రిషిక మొదటి స్థానంలో,ఏ.లావణ్య రెండో స్థానంలో విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించాడు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జయపాల్, ప్రమోద్, బాలకృష్ణా రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### –పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



**కొడిమ్యాల,జనవరి 07,(ప్రజాజ్యోతి ):**

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నాడు.మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ముందుగా అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా వేదికపై నాకోసం నాయకులు కూర్చున్నారంటే కేవలం నేను కొడిమ్యాల ముద్దుబిడ్డను కావడమే.విద్యను అందించడంలో ఆల్ఫోర్స్ సంస్థలను నెలకొల్పి మెట్రో నగరాల్లో ఉన్న విద్యా సంస్థలకు దీటుగా దేశంలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న సంస్థ అల్ఫోర్స్ విద్యాసంస్థలని గుర్తింపు వచ్చిందని,ఇకపై రాజకీయ సేవ చేయాలనే ఉద్దేశంతో పక్క ప్రణాళికతో పోటీలో ఉన్నానని,కొడిమ్యాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు.పుట్టి పెరిగిన ఊరైన కొడిమ్యాలను దత్తత తీసుకొని రాష్ట్రంలో గుర్తుండే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో వినతి

**మెట్ పల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి:**



మండలంలోని ఆర్డీవో కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రోజున ఆర్డీవో ని కలిసి ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు కనీస వేతనం రూపాయలు 18,000 ఇస్తామ న్న హామీ అమలు చేయాలని ఇంటి అద్దెలు గ్యాస్ బిల్స్ ఇతర పెండింగ్ బిల్స్ మినీ టీచర్స్ వారి పదోన్నతికి పెంచిన జీతాలు 7,500 నుండి 13,650 రూపాయలు అమలు పరచకుండా గత తొమ్మిది నెలల నుండి ఆయా గౌరవ వేతనం అందిస్తున్నారు కావున పెండింగ్ మినీ వేతనాలు అందించాలి కేంద్ర ప్రభు త్వం బడ్జెట్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలి అంగన్వాడి సెంటర్స్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి ఖాళీగా ఉన్న ఆయా టీచర్ పోస్టులు భర్తీ చేయాలి మెనూ చార్జీ లు ప్రియతమ ధరల ప్రకారం పెంచాలి బి ఎల్ ఓ డ్యూటీ లు రద్దు చేయాలి, అం గన్వాడి కేంద్రాలు కు బిల్డింగ్స్, త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఇవ్వాలి 5జి సెల్ ఫోన్లు ఇవ్వాలి గ్రాడ్యుటి 15 లక్షలు హెల్త్ కార్డులు ప్రతి నెల నూనె, పప్పులు, గుడ్లు నాణ్యమైనవి అందించాలని పై అంశాలు పరిశీలించి తక్షణం పరిష్కారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రధాన కా ర్యదర్శి అంగారి భాగ్యలక్ష్మి, సుమలత, లావణ్య, శమీం సుల్తానా, రోదసి, తదితర అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ

**పెద్దపల్లి / సుల్తానాబాద్ జనవరి 7 (ప్రజా జ్యోతి )**



స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం స్త్రీ నిధి సంస్థ ఏర్పాటు చేసిందని, మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని,మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చే అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి సంస్థ ద్వారా రుణాలను అందించే విధంగా స్త్రీ నిధి సిబ్బంది, మెప్మా సిబ్బంది చూడాలని, ప్రతి సంఘ సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని, సమాఖ్య సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పొదుపు రుణాల రికవరీ 100 శాతం జరిగేలా చూడాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను అందించే సంఘ సభ్యులు ఆర్థిక సస్థిర జీవనోపాదులు పెంపొందించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళ సమాఖ్యలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 6 కోట్ల 11 లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు.రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులోకి తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.3 లక్షల సౌభాగ్య రుణం తో కిరాణా షాపు పెద్దపల్లి పట్టణ మహిళ సమాఖ్యలోని సి.హెచ్ స్వతంత్ర భారతి స్త్రీ నిధి ద్వారా 3 లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది కిరాణా షాపు పెట్టుకున్నామని, కిరాణా షాపుతో జీవన విధానం మెరుగుపడిందని, తక్కువ వడ్డీకి రుణం మంజూరు చేసిన స్త్రీ నిధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. బోటిక్ & టైలరింగ్ జీవనోపాధిసుల్తానాబాద్ మహిళా పట్టణ సమాఖ్య చెందిన కొండా రాధా శ్రీనిధి సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది బోటెక్ & టైలరింగ్ జీవనోపాధి పెట్టుకోవడం జరిగిందని,దీని వల్ల కుటుంబ ఆర్థిక అవసరాల తీరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.13 సంవత్సరాల తర్వాత రామగుండం పట్టణ మహిళా సమాఖ్యలో స్త్రీ నిధి రుణాలురామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ అధికారుల చోరువతో 13 సంవత్సరాల తర్వాత ఈ ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి రుణాలు అందించడం ప్రారంభించారని, దీని వల్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకు రుణాల కోసం వెళ్లడం లేదని, అతి తక్కువ వడ్డీకి స్త్రీ నిధి రుణాలు లభించడం చాలా సంతోషంగా ఉందని, స్త్రీ నిధి రుణాలు అందించడంలో చెరువు చూపించిన అదనపు కలెక్టర్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో నెంబర్ వన్ డెయిరీగా కరీంనగర్ డెయిరీ

**రాష్ట్రంలో ఏ డెయిరీకి లేని ఆదరణ కరీంనగర్ డెయిరీకి ఉంది**

**12 వేల లీటర్ల పాల సేకరణ.. నేడు 1.80 లక్షల పాల లీటర్ల సేకరణ**

**డెయిరీని దెబ్బ తీయడానికి కుట్రలు**

**తప్పుడు ప్రచారాలను వినియోగదారులు నమ్మవద్దు**

**రైతుల జీవితాల్లో మట్టికొట్టద్దు**

**ఈ నెల 12న కరీంనగర్ డెయిరీలో ముగ్గుల పోటీలు కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 7, (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ డెయిరీలో అనేక మార్పులు చేయడంతో నష్టాల నుంచి లాభల భాటలోకి తీసుకచ్చి రాష్ట్రంలోనే నెంబర్ వన్ డెయిరీగా నిలబెట్టినట్లు కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజశ్వరరావు తెలిపారు. మంగళవారం నగరంలోని కరీంనగర్ డెయిరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1971 లో కరీంనగర్ డెయిరీని స్థాపించినట్లు తెలిపారు.గతంలో ఉమ్మడి జిల్లాలో రోజుకు 12 వేల లీటర్ల పాల సేకరణ జరిగితే కేవలం నాలుగు వేల లీటర్ల విక్రయాలు మాత్రమే జరిగేవన్నారు.ఓ దశలో నెలకు రూ.30 లక్షల అదనపు భారం పడటంతో నష్టాలు బాట పట్టిందన్నారు. డెయిరీలో అనేక మార్పులతో పాటు 55 కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రంలో ఏ డెయిరీకి లేని ఆదరణ కరీంనగర్ డెయిరీ కితీసుకచ్చామన్నారు. లక్షమంది రైతులు ఈ డెయిరీని నమ్ముకోని మందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు.నేడు.80 లక్షల పాల లీటర్ల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. 1.04 లక్షల లీటర్ల పాల విక్రయాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా 30 వేల లీటర్లున పౌడర్ తయారు చేయడానికి పంపిస్తున్నట్లు తెలిపారు.రైతులు వినియోగదారులు, ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం వల్ల డెయిరీ దిన దిన అభివృద్ధి చెందుతుందన్నారు. లక్షమంది రైతు కుటుంబాలకు సంబంధించిన డెయిరీని దెబ్బ తీయడానికి కుట్రలు జరుగుతన్నయని తెలిపారు. డెయిరీ పై కొంతమంది పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేశారని వాటిని తాము కాదనలేదని తెలిపారు.కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే తమ డెయిరీ పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఇప్పటికే రెండు సార్లు వచ్చి వెళ్లారని తెలిపారు. డెయిరీ సిటీ సెంటర్లో ఉండటం వల్ల చర్మ వ్యాధులు వస్తున్నాయని, పుట్టే పిల్లలు అంగవైకల్యంతో పుడుతారని ఓ భయనక వ్యావరణం సృష్టించే విధంగా విమర్వలు చేశారన్నారు. హైదరబాద్ లోని సిటి సెంటర్లోని లాలపేటలో అతి పెద్ద విజయ డెయిరీ ఉందని, హయత్నగరంలోని మదర్ డెయిరీ. బెంగుళూర్లో నందిని డెయిరీ లాంటి డెయిరీలు సిటి మధ్యలో నే ఉ న్నాయని వాటి ద్వారా రాని కాలుష్యం కరీంనగర్ డెయిరీ ద్వారా వస్తుందని దుష్ప్రచారం చేయడం బాధకరం అన్నారు. దీంతో ఈ డెయిరీని నమ్ముకున్న లక్షలాది రైతుకుటుంబాలు రొడ్డునపడుతాయని. వారిని దృష్టింలో ఉంచుకోవానల్నారు. తప్పుడు ప్రచారాలను వినియోగాదరులు నమ్మవద్దని సూచించారు. ఈ నెల 12న కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో రైతు కుటుంబాలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో గెలిచిన వారికి బహుమతులు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎండి. శంకర్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి అధికారులకు వినతి

**స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు**

**మండల యువజన అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్**



**జమ్మికుంట, జనవరి 7,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న డివైడర్ల యూటర్న్ వల్ల అనేక మార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని హుజురాబాద్ ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు జమ్మికుంట మండల యువజన అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ తెలిపారు.శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజురాబాద్ రోడ్డుకు వెళ్లే దారిలో డివైడర్ కు సంబంధించి దగ్గర దగ్గరలో యూటర్న్ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫంక్షన్ హాల్స్, మిల్లులు, బార్, హోటల్స్ లాంటివి రోడ్డును అనుకొని ఉన్నందున నిత్యం ఆ చోట రద్దిగా ఉంటుందని దీనితో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. సమస్య ను తెలుసుకున్న అధికారులకు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యల తీవ్రతను పర్యవేక్షించారు.. ఇదే సమస్య పై హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తో ఫోన్ కాల్ ద్వారా వారి దృష్టికి తీసుకెళ్లారు. వారు కూడా సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి దానికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. అధికారులు ఈ సమస్య పట్ల వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏబుషి అజయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజకొమురయ్య,పచ్చిమట్ల భాను, జావిద్, విజయ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.



# జగిత్యాల ఆర్టీసి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





**జగిత్యాల,జనవరి 7, ప్రజా జ్యోతి:**

జగిత్యాల ఆర్టీసి బస్టాండ్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏం వి ఐ లు అభిలాష్, రామారావు, పట్టణ సీఐ వేణుగోపాల్, జగిత్యాల డిపో మేనేజర్ జి సునీత, ఏం ఎఫ్ కవిత,ఎస్ టి ఐ శ్రీనివాస్.ఈ సందర్భంగా డి.టి.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ,ప్రతి డ్రైవర్ చాలా ఏకగ్రతతో డ్రైవ్ చేయాలనీ, అలాగే సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఉండి బస్సులో ఉన్న ప్రయాణికుల భద్రత దృష్టిలో ఉంచుకొని అలాగే రోడ్డు పై వెళుతూ ఉన్న పాదాచారుల గురించి ఆలోచిస్తూ డ్రైవ్ చేయాలనీ ఆర్టీసి డ్రైవర్లకు సూచించారు మైనర్లకి వాహనాలు ఇస్తే వాళ్ళు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదండ్రులకు శిక్షలు పడతాయని తెలిపారు తరువాత డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు,మెలకువలు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో రైతుకి పెట్టుబడి సాయం ఇచ్చిన నాయకుడు కేసీఆర్

**జగిత్యాల, జనవరి 7, ప్రజా జ్యోతి:**



జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో రైతు భరోస 12,000 ఇవ్వడంపై నిరసనగా రైతుల తో కలిసి పోలాల వద్ద నిరసన తెలియజేసిన మాజీ జెడ్పీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్నను రాజుగా చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఎన్నికల్లో చెప్పకున్నా ప్రజలకు హామీ ఇవ్వకున్నా రైతుబంధు కార్యక్రమాన్ని నాడు కేసీఆర్ ప్రారంభించి అమలు చేసారు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా ఎలాంటి దరఖాస్తులు చేయకుండా 11 సీజన్లలో రూ.73 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేసామని అన్నారు, రైతు భరోసా కింద ఎకరానికి 15000 ఇవ్వాలని మరియు 2 లక్షల రుణమాఫీ ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి ఒక్కరికిని రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికి ఏకకాలంలో రుణమాఫీ అయిందిఅని పేద రైతులకు న్యాయం చేశామని అంటున్నారు. దానికి గాను క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి నిజనిజాలు తెలుసుకోవాలని అన్నారు. రుణమాఫీ కాని వాళ్లు ఊర్లో ఇంకా చాలామంది ఉన్నారని, ప్రత్యక్షంగా ఈరోజు రుణమాఫీ కానీ రైతులతో స్వయంగా మాట్లాడడం జరిగిందన్నారు. దేశానికి అన్నం పెట్ట రైతన్నకు సున్నం పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ అని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మరియు అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద రావు తుమ్మ గంగాధర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అసిఫ్ నాయకులు కమలాకర్ రావు ,గంగరావు,పడగల గంగారెడ్డి బుర్ర ప్రవీణ్ లక్ష్మణ్ సన్నిత్ రావు బాలె చందు శరత్ రెడ్డి ఎల్లమహేష్ పెండెం శ్రీనివాస్ మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,జనవరి 7, ప్రజా జ్యోతి.**

డిచ్పల్లి కే ఎన్ అర్ గార్డెన్స్ లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప్ దాస్ మున్షీ,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, టీ ఎస్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి గార్లకు పుష్ప గుచ్చాం అందజేసి స్వాగతం పలికారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన కోకో ప్రపంచ కప్ టెక్నీకల్ ఆఫీసర్ గా నియామకమైన పి.డి రవీందర్



**జగిత్యాల టౌన్, జనవరి 7,ప్రజా జ్యోతి.**

జగిత్యాల నియోజకవర్గం సారంగాపూర్ లో విధులు నిర్వహిస్తున్న పి.డి రవీందర్ మొట్టమొదటి కోకో ప్రపంచకప్ టోర్నమెంట్లో టెక్నికల్ ఆఫీసర్ గా నియామకం కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో మర్యాదపూర్వకంగా కలవగా రవీందర్ ను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు అడువాల లక్ష్మణ్, చేట్పల్లి సుధాకర్, పి.డీలు భాస్కర్ రెడ్డి, విజ్ఞాన్ ,నాయక్, సామంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు

**జగిత్యాల జనవరి 07 ప్రజా జ్యోతి:**



టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి లు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ విప్ మరియు ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ టీఎన్జీవో ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగుల సమస్యలు ఏమి ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కారించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు మధుకర్, విద్యాసాగర్, శ్రీనివాస్, నగరాజు, గణేష్, శాహిద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయుల పై ఉంది..!

## – కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కోరుట్ల జనవరి 07 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టరేట్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ మేరకు వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమాజానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్దికి, ప్రధాన కార్యదర్శి మీర్జా ముక్రం బేగ్, ఉపాధ్యక్షులు చంద్ పాషా,మసిఉద్దీన్,సుజాయిత్ అలీ,బషీర్, అద్నాన్ షకీల్ ,వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ చైల్డ్ అవార్డు పొందిన చిన్నారి



**ప్రజా జ్యోతి: జగిత్యాల, జనవరి 7**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న మల్యాల నేహాశ్రీ చిన్నతనం నుండి భరతనాట్యం,ఫోక్ డాన్స్, షార్ట్ ఫిలింలో యాక్టింగ్, సినిమాల డ్యాన్స్ లలో శిక్షణ పొందుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల యూట్యూబ్ స్టార్లకు బాబా అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా సన్మానం చేసి జ్ఞాపిక ను అందజేశారు..నేహాశ్రీ ఇప్పటికే పలు షార్ట్ ఫిలింలో నటించి అందరిని ఆకర్షించారు.. చిన్నతనంలోనే పలు అవార్డులు రావడం, ఇటిక్యాల గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన మల్యాల నరేష్ లత కూతురు నేహాశ్రీ ని గ్రామస్తులు,పలువురు అభినందించారు.

# గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య వర్ధంతి

## నివాళ్లు అర్పించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం

**జగిత్యాల టౌన్, జనవరి 7,ప్రజా జ్యోతి.**

గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య గంగపుత్ర గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిది ఫౌండేషన్ జగిత్యాల కార్యాలయంలో ఘన నివాళి అర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి,తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మల శ్రీనివాస్ కన్వీనర్ ఆరుముల మహేందర్ తెలంగాణ గంగపుత్ర ఐక్యత మహిళ సంక్షేమ సంఘం రాయికల్ మండలం ఉపాధ్యక్షురాలు ఎల్లా కృష్ణవేణి,ప్రధాన కార్యదర్శి సిరికొండ ఉమా తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లికొండ రవివర్మ ప్రధాన కార్యదర్శి బట్టు రాకేష్ జగిత్యాల టౌన్ ప్రధాన కార్యదర్శి పల్లికొండ అజయ్ కన్వీనర్ చిట్యాల శేఖర్ పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గుర్తైనా .. సిఇ ఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.







**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 120 మొబైల్ ఫోన్లను సుమారు 18 లక్షల విలువగల బాధితులకు అందజేత.**

**సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**జగిత్యాల క్రైమ్ జనవరి 07 ప్రజా జ్యోతి:**

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ గారు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 120 మొబైల్ ఫోన్లను ( సుమారు 18 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఇఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 786 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సిఇఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిఇ ఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఇ ఐ ఆర్ ఆర్ టీం ఆర్ఎస్ఐ కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్, లను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని, డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్నివారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ,సిఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్, కానిస్టేబుల్ అజర్ యాకూబ్ పాల్గొన్నారు.




## వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన



**ప్రజా జ్యోతి: జగిత్యాల జనవరి 7**

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతుకలతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. మాదిగల అస్తిత్వం కోసం ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గం మాదిగ,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ కో కన్వీనర్ పొడేటి సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, టౌన్ గౌరవ అధ్యక్షులు సంగెపు ముత్తు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిజాంబాద్ లో కాంగ్రెస్ పార్లమెంటు స్థాయి సమావేశం





**జగిత్యాల నుండి వాహనాలలో భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు**

**ఆరు గ్యారెంటీ ల అమలుపై కట్టుబడి ఉన్నాం**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, జనవరి 07, ప్రజాజ్యోతి:**

ఆర్ గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి నిజామాబాద్ వరకు కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులతో బారి ర్యాలీగా బయల్దేరారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనంతరం నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లోని K N R గార్డెన్ లో నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు రుణ మాఫీ 200 యూనిట్ల విద్యుత్ ఉచిత బస్ పలు అంశాలపై మాట్లాడారు . వారి వెంట. మండల స్థాయి నాయకులు కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయలు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...